ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ : 14-10.2025 సమయం : 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక తమ పార్టీ కార్యకర్తలపై దాడులు పెరిగిపోయాయని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు ఆరోపించారు.
2. మావోయిస్టు పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు మల్లోజుల వేణుగోపాల్ రావు అలియాస్ అభయ్ అలియాస్ సోను ఈ రోజ మహారాష్ట్రలోని గడ్చిరోలిలో పోలీసుల ముందు లొంగిపోయారు.
3. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఆదివాసుల ఆరాధ్య దైవాన్ని పూజించే దండారీ వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు.
4. ఈరోజు ప్రపంచ ప్రమాణాల దినోత్సవాన్ని రాష్ట్ర వ్యాప్తంగా పాటిస్తున్నారు.

-----------------------

**బీజేపీ ప్రెసిడెంట్**

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత బిజెపి కార్యకర్తలపై దాడులు పెరిగిపోయాయని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు అలోపించారు. ఈ రోజు మంచిర్యాల జిల్లా పర్యటనలో భాగంగా ఆయన మాట్లాడుతూ ప్రతిపక్ష పార్టీల కార్యకర్తలపై తప్పుడు కేసులు పెడుతూ వేధిస్తున్నారని ఆయన ఆరోపించారు. మంచిర్యాల జిల్లా వేమనపల్లి బిజెపి అధ్యక్షుడు ఏటా మధుకర్ ఆత్మహత్య కు కారణం కాంగ్రెస్ పార్టీ నాయకుల వేధింపులే అన్నారు.

**బైట్...రామచందర్ రావు**

**పీటీసీ మంచిర్యాల**

---------------------------------

**పొన్నం ప్రభాకర్**

ప్రజాపాలనా ప్రభుత్వం ఏర్పాడిన తర్వాత రేషన్ కార్డుల జారీ మొదలైందని, సన్న బియ్యం ఇస్తున్నామని ఓటర్లకు వివరించాలని హైదరాబాద్ ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ కార్యకర్తలకు సూచించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నేపథ్యంలో ఈ ఉదయం బూత్ స్థాయి సమావేశంలో మంత్రి పాల్గొన్నారు. గడిచిన పదేళ్లలో బీఆర్ఎస్ డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఎవరికి ఇవ్వలేదని, రేషన్ కార్డులు కూడా మంజూరు చేయలేదని మంత్రి అన్నారు. ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపిస్తే నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ సహా పలువురు పాల్గొన్నారు.

**పీఎస్**

-----------------------

**సుప్రీం రిజర్వేషన్స్**

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల వ్యవహారంపై రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ తెచ్చిన జీవో 9 పై హైకోర్టు స్టే విధించడాన్నిసవాల్ చేస్తూ.. రాష్ట్ర ప్రభుత్వం దాదాపు 50 పేజీలకుపైగా సమగ్రమైన సమాచారంతో నిన్న రాత్రి పిటిషన్ దాఖలు చేసింది. ఇందులో రిజర్వేషన్ల పెంపుకు సంబంధించి గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన ఉత్తర్వులతో పాటు తాజాగా హైకోర్టులో జరిగిన వాదనలు, తీర్పు కాపీని పిటిషన్‌కు జత చేసింది.

**డెస్క్**

-----------------------------

**మల్లోజుల లొంగుబాటు**

మావోయిస్టు పార్టీ పొలిట్ బ్యూరో మెంబర్ మల్లోజుల వేణుగోపాల్ రావు అలియాస్ అభయ్ అలియాస్ సోను ఈ రోజు మహారాష్ట్రలోని గడ్చిరోలిలో ఆయుధాలను వదిలిపెట్టి పోలీసుల ఎదుట లొంగిపోయారు. ఆయనతో పాటు మరో 60 మంది మావోయిస్టు పార్టీ

సభ్యులు కూడా లొంగుబాట పట్టారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఆదేశాల మేరకు దేశవ్యాప్తంగా రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో పోలీసులు నిర్వహిస్తున్న 'ఆపరేషన్ కగార్' ద్వారా భద్రత దళాలు దండకారణ్యంలో పట్టు సాధించాయి ఈ నేపథ్యంలోనే ఇటీవల మల్లోజుల వేణుగోపాల్ రావు అలియాస్ అభయ్ తాము ఆయుధాలు వదిలి పెట్టేందుకు సిద్ధమని ప్రతికా ప్రకటన కూడా చేశారు.

**పీటీసీ మంచిర్యాల**

------------------------------

**ఆస్తులు అటాచ్**

కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో పనిచేస్తూ ఆదాయానికి మించి ఆస్తులు కూడబెట్టి పట్టుబడిన ఇంజినీర్ల ఆస్తులను ఎటాచ్ చేస్తూ విజిలెన్స్ కమిషన్ నిర్ణయం తీసుకుంది. వారిపై నమోదైన కేసులు తేలేదాక ఆ ఆస్తులకు సంబంధించి క్రయవిక్రయాలు చెల్లవు.

కాళేశ్వరం కార్యనిర్వాహక ఇంజినీరు నూనె శ్రీధర్, చీఫ్ ఇంజనీర్ భూక్యా హరిరాం, మాజీ చీఫ్ ఇంజనీర్ మురళీధర్ ఆస్తులపై అవినీతి నిరోధక శాఖ దాడులు నిర్వహించగా పెద్దమొత్తంలో అక్రమాస్తులను గుర్తించారు.

**డెస్క్**

------------------------

**చర్లపల్లి జైలు**

ఖైదీల సంక్షేమంలో, సంస్కరణల్లో చర్లపల్లి సెంట్రల్ జైలు దేశంలోనే ఆదర్శంగా నిలుస్తోందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. శిక్షలు అనుభవిస్తున్న ఖైదీలకు బీమా సౌకర్యంతో పాటు వారి కుటుంబసభ్యులకు వడ్డీ లేని రుణ సదుపాయం కల్పించడం అభిందనీయమని పేర్కొన్నారు. కేంద్ర మంత్రి నిన్న చర్లపల్లి జైలును సందర్శించిన సమయంలో మంత్రి జైళ్లశాఖ డీజీ సౌమ్య మిశ్రను అభినందించారు.

**డెస్క్**

---------------------------

**డ్రైవ్:**

గ్రేటర్ హైదరాబాద్ నగర వ్యాప్తంగా GHMC సానిటేషన్ స్పెషల్ డ్రైవ్ ముమ్మరంగా కొనసాగుతోంది. రోడ్ సేఫ్టీ డ్రైవ్ లో భాగంగా ఇటీవలి వర్షాలకు దెబ్బతిన్న రోడ్లను బాగు చేయటం, గుంతలను పూడ్చివేయటం లాంటి పనులను చేపట్టినట్లు అధికారులు వెల్లడించారు.

**ఎంఎస్ఎల్**

-------------------------

**వికసిత్ భారత్**

కేంద్ర యువజన సర్వీసులు, క్రీడా వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో మైభారత్ ద్వారా ఖమ్మం జిల్లాలో వికసిత భారత్ పాదయాత్రలను నిర్వహించనున్నట్లు మేరా యువ భారత్ ఉప సంచాలకులు చింతల అన్వేష్ చెప్పారు. ఆయన ఆకాశవాణితో మాట్లాడుతూ...

**సౌండ్ బైట్ - అన్వేష్**

**పీటీసీ ఖమ్మం**

-------------------------------

**మంచిర్యాల ఉత్సవం**

మంచిర్యాల జిల్లా  దండేపల్లి మండలంలోని గిరిజన గూడాల్లో దండారి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. గోదావరి ఒడ్డున ఉన్న గుడిరేవులో ఆదివాసీల ఆరాధ్యదైవం శ్రీపద్మల్పూరి కాకో ఆలయంలో ఆదివాసీలు  దండారీ పూజలు చేశారు. జిల్లాలోని వివిధ గ్రామాలకు చెందిన ఆదివాసీలు కాకో అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. ప్రత్యేక నైవేద్యాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం అక్కడే వంట చేసుకుని సహా పంక్తి  భోజనాలు చేస్తున్నారు. దీపావళి పండుగకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వస్తారని ఆలయ చైర్మన్ హన్మంతు తెలిపారు.

**పీటీసీ మంచిర్యాల**

-----------------------

**ఆసిఫాబాద్ దండారీ**

అటు ఆసిఫాబాద్ జిల్లాలో కూడా ఆదివాసుల ప్రధాన పండగ దండారి వేడుకలు మొదలయ్యాయి. ఆదివాసులు అత్యంత భక్తి శ్రద్ధలతో కొలిచే ఆరాధ్య దేవత 'ఏత్మాసార్ పేన్' పేరిట చేసే ప్రత్యేక పూజోత్సవం దండారి. ఇది ఆశ్వయుజ పౌర్ణమి నుండి నెల రోజుల పాటు కొనసాగుతోంది. ఈ వేడుకల్లో గుస్సాడి బృందాలు ప్రతి ఆదివాసి గూడాలను తిరుగుతూ, నృత్యాలు చేస్తూ దండారి ఉత్సవాలు నిర్వహిస్తారు.

**పీటీసీ ఆదిలాబాద్**

---------------------------

**పశువ్యాధులు**

జాతీయ పశు వ్యాధుల నివారణ కార్యక్రమం కింద నిర్మల్ జిల్లా వ్యాప్తంగా మూడు సంవత్సరాల పైబడిన గేదెలన్నిటికీ గాలికుంటు వ్యాధి టీకాలు వేయిస్తున్నట్టు జిల్లా పశు వైద్యాధికారి రాజేష్ తెలిపారు. ఆయన ఆకాశవాణితో మాట్లాడుతూ...

**బైట్ - రాజేష్**

**పీటీసీ, నిర్మల్**

---------------------------

**పంట నమోదు**

పత్తి సాగుచేసిన రైతులు వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించి తప్పని సరిగా పంట నమోదు చేసుకోవాలని, రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండల వ్యవసాయ అధికారి వినీత సూచించారు. భారత పత్తి సంస్థ రూపొందించిన కపాస్ కిసాన్ యాప్ పై రైతులకు అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ...

**సౌండ్ బైట్ - వినీత, వ్యవసాయ అధికారిణి**

**పీటీసీ సిరిసిల్ల**

----------------------------

**కాగజ్ నగర్ అమృత్ భారత్**

కేంద్ర ప్రభుత్వం అమృత్ భారత్ పథకం కింద కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని కాగజ్ నగర్ రైల్వేస్టేషన్ ఎంపికైనట్లు అధికారులు వెల్లడించారు. దీంతో 20 కోట్ల రూపాయల ప్రత్యేక నిధులతో లిఫ్ట్ ఏర్పాటుతో పాటు, ఇతర వసతులు అభివృద్ధి చేయనున్నారు. ఇప్పటికే వందే భారత్ తో సహా నాలుగు రైళ్లు కొత్తగా ఈ స్టేషన్ లో నిలుపుదల చేస్తున్నారు. ఇప్పుడు అమృత్ భారత్ పథకానికి కూడా ఎంపిక కావడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా ప్రయాణికుడు రవి ఆకాశవాణితో మాట్లాడుతూ...

**సౌండ్ బైట్ – రవి, ప్రయాణీకుడు**

**పీటీసీ కాగజ్ నగర్**

---------------------------

**World Standards Day**

ఈరోజు ప్రపంచ ప్రమాణాల దినోత్సవం (World Standards Day). ప్రతి సంవత్సరం అక్టోబర్ 14న దీనిని జరుపుకుంటారు. ప్రతిరోజూ మనం ఉపయోగించే ఉత్పత్తులు, సేవల నాణ్యత, భద్రత, విశ్వసనీయత ప్రమాణాలపైనే ఆధారపడి ఉంటుంది. అంతర్జాతీయ ప్రమాణాలను అభివృద్ధి చేసే నిపుణుల కృషిని గుర్తించడానికి, ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు ప్రమాణీకరణ ప్రాముఖ్యతపై అవగాహన కల్పించడానికి ఈ రోజు జరుపుకుంటారు. వినియోగదారులు, నియంత్రకులు, పరిశ్రమలలో ప్రామాణీకరణ ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పిస్తారు.

**డెస్క్**

--------------------------------